తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం

సూర్యాపేట

యాద్రాద్రి భువనగిరి

మంగళవారం

04 నవంబర్ 2025

పేజీలు : 8



## పత్తి రైతులు ఎండ వచ్చిన తర్వాత పత్తిని తీయాలి

### తేమ ఎక్కువగా లేకుండా ఉంటుంది:నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### మునుగోడు, మర్రిగూడ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నల్లగొండ, నవంబర్ 3 (జనంసాక్షి)** మునుగోడు, మర్రిగూడ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. సోమవారం మునుగోడు, మర్రిగూడ లలో సిసిఐ ద్వారా ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన తేమ శాతం 8 నుండి 12 మధ్య వచ్చిన వెంటనే సిసిఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలని కోరారు .రైతులు ఉదయం పూట కాకుండా ఎండ వచ్చిన తర్వాత పత్తిని తెంపాలని, ముఖ్యంగా చలికాలం ఉదయం సమయంలో మంచు వల్ల తేమ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, అలా కాకుండా ఎండ వచ్చిన తర్వాత పత్తిని తీసినట్లైతే తేమ తక్కువగా ఉంటుందని తెలిపారు. మిల్లులలో సరైన స్థలం ఉన్నట్లయితే ఒకటి లేదా రెండు రోజులు పత్తిని మిల్లులో ఉంచు కునేందుకు అవకాశం కల్పించాలని ఆమె మిల్లు యాజ మాన్యానికి సూచించారు. మంచు కురుస్తున్నం దున పత్తిని ఆరబెట్టుకొని పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రాలను తీసు కు రావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. చండూర్ ఆర్డీవో శ్రీదేవి, సిసిఐ అధికారులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్



**నల్లగొండ, నవంబర్ 3 (జనంసాక్షి)** ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని చెప్పారు. దీనివలన పిర్యాదుదారులకు మేలు కలుగుతుందని, ఎంతో దూరం నుండి సమస్యల పరిష్కారానికై ఫిర్యాదుదారులు నల్లగొండ జిల్లా కేంద్రానికి వస్తారని దీన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సోమవారం మొత్తం ఫిర్యాదులు (90) రాగా, జిల్లా అధికారులకు (41) రెవిన్యూ శాఖకు (49) వచ్చాయి. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, గృహ నిర్మాణ పిడి. రాజ్ కుమార్,దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,నల్గొండ ఆర్డీవో .వై అశోక్ రెడ్డి ,చండూర్ ఆర్డీవో శ్రీదేవి, అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులును స్వీకరించారు.

### ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను

## పరిష్కరించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రజావాణి దరఖాస్తులు చాలా శాఖలలో పెండింగ్ లో ఉన్నాయని,ఆయా శాఖల యొక్క జాబితాను ప్రజావాణి గ్రూపులో చేర్చడం జరుగుతుందని, అక్టోబర్ నెలలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు తక్కువగా ఉన్నాయని, అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావుతో కలిసి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటన జరిపిన వివరాల రిపోర్టు

### చిట్యాల రైల్వే బ్రిడ్జి అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ జామ్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



3



### పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్లగొండ, నవంబర్ 3( జనంసాక్షి)**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

## రైతుల శ్రేయస్సు కోసమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

### మండల వ్యవసాయ శాఖ అధికారి కిషోర్ నాయక్

**వేములపల్లి నవంబర్ 3 (జనంసాక్షి:** రైతుల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం ఐకెపి ల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి కిషోర్ నాయక్ అన్నారు. సోమవారం వేములపల్లి మండలం ఆమనగల్లు,లక్ష్మీదేవిగూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయనమాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన జాగ్రత్తలుతీసుకుంటామన్నారు. రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల కు తీసుకువచ్చేటప్పుడు ఆరబెట్టుకొని, తేమ శాతం లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఐకెపి సెంటర్ లలో ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. దళారులను నమ్మి రైతులుమోసపోవద్ద ని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసిఎస్ సైదులు, ఏపిఎం జానకి ఏఈఓ నితిన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిల్లల సందీప్ నాయుడు, సంఘబంధం అధ్యక్షురాలు నాగమణి, చేన్నబోయిన లక్ష్మి, రేణుక, ముత్యాల సరిత తదితరులు పాల్గొన్నారు.





### అనుమతులు లేని మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

## కేసు నమోదు..

**కనగల్, నవంబర్ 3 (జనంసాక్షి)**

మండలంలోని ఎస్ లింగోటం వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న తంతనా పల్లి జానయ్య, పాలకూరి పరమేష్, కోరే ప్రవీణులకు చెందిన మూడు ఇసుక ట్రాక్టర్లను ఎస్ఐ కె రాజు రెడ్డి పక్క సమాచారం తో వెళ్లి ఇసుక సంబంధించిన పత్రాలు పరిశీలించగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి తదుపరి చర్యలపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు.

# సిపిఎం నాయకులకు మతిభ్రమించింది

- హత్య రాజకీయాలు చేసేది సిపిఎం
- ప్రజల సంక్షేమం కోసం పనిచేసేది కాంగ్రెస్
- భట్టి విక్రమార్కపై ఆరోపణలు సిపిఎం విజ్ఞతకే వదిలేస్తున్నాం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్



**చింతకాని , నవంబర్ 03 (జనంసాక్షి):** సిపిఎం నాయకులకు మతిభ్రమించి డిప్యూటీ సీఎం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రం చింతకానిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు సామినేని రామారావు హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది అన్నారు. స్పందించిన డిప్యూటీ సీఎం హత్య చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారన్నారు. హత్య రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దూరమని, రాష్ట్ర ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని తెలియజేశారు. హత్య రాజకీయాలు చేస్తున్నది ఎవరు గోకినపల్లి తెల్దారుపల్లి గ్రామాల్లో జరిగిన ఘటనలే నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ, పథకాలకు ఆకర్షితులైన ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతుంటే జీర్ణించుకోలేక సిపిఎం కాంగ్రెస్ పార్టీపై హత్య రాజకీయాల ముద్ర వేయడం ఏమిటని ప్రశ్నించారు. సిపిఎం పార్టీ ఆరోపించినట్లు కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలు చేయదని కాంగ్రెస్ పార్టీపై హత్య రాజకీయాలు ఆరోపించిన గ్రామాల్లో భట్టి విక్రమార్కకు బ్రహ్మరథం పట్టి గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయా గ్రామాల్లో అధిక మెజార్టీ వచ్చింది తెలియజేశారు. పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తుందని పోలీసు ఉన్నతాధికారులు త్వరలోనే హత్య మిస్టరీని ఛేదిస్తారని స్పష్టం చేశారు. సామినేని రామారావును హత్యగావించిన నిందితులు ఎంతటి వారైనా శిక్ష తప్పదని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. సీనియర్ నాయకులు హత్య గావించబడినప్పుడు సమన్వయంతో ఉండాలి కానీ రాజకీయ ప్రాబల్యం కోసం ఇతర పార్టీలపై నిందలు వేయడం ఎంతవరకు సమంజసం అని సిపిఎం పార్టీని ప్రశ్నించారు. అభివృద్ధి ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హత్య రాజకీయాలను సహించడని సుస్పష్టం చేశారు. ఇప్పటికైనా సిపిఎం కాంగ్రెస్ పార్టీపై నిరాదరణమైన ఆరోపణలు, నిందారోపణలు, అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య మండల నాయకులు కొప్పుల గోవిందరావు కన్యబోయిన గోపి, కూరపాటి కిషోర్, బందెల నాగార్జున, చట్టు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ ఓర్సు వీరభద్రం, ఎస్.కె అబ్దుల్ మజీద్ పాషా, ఎస్కే కాసిం, దేశబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**దేవరకొండ,నవంబర్ 03(జనంసాక్షి)**
విద్యుత్ వినియోగదారులకు సంతృప్తికర సేవలను అందించాలని డిఈ విద్యాసాగర్ అన్నారు. సోమవారం పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పలు ఫిర్యాదులను స్వీకరించారు. సం బంధిత అధికారులు, కస్టమర్ సర్వీసు సెంటర్లలో పరిష్కారం కాని సమస్యలను వేదిక ద్వారా పరిష్కరిస్తామని అన్నారు.వినియోగదారుడు సంస్థపై ఆధారపడ లేదని, మనమే వారిపై ఆధారపడ్డామనే విషయం దృష్టిలో పెట్టుకొని వివిధ సేవల కోసం తమ వద్దకు వచ్చే వినియోగదారులతో మర్యాద పూర్వకంగా మెలగాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు.ఏ డి ఈ సైదులు, ఏ ఈ లు రాజేష్, దేవుజీ, వసంత్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాములు మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటు.. తుమ్మల వీరారెడ్డి



**కనగల్, నవంబర్ 3 (జనంసాక్షి) :** సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కానుగు లింగస్వామి తండ్రి కామ్రేడ్ కానుగు రాములు మృతి పార్టీకి తీరనిలోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. జి ఎడవెల్లి గ్రామానికి చెందిన కానుగు రాములు గ్రామంలో పార్టీ కోసం ఎంతో శ్రమించేవాడని గుర్తు చేశారు. ఆరోగ్యం తో బాధపడకు మృతి చెందిన రాములు తమ యొక్క నేత్ర కార్నియా ను నేత్రదానానికి అప్పగించడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా రాములు కుటుంబ సభ్యులు ఓదార్చి వారికి సిపిఎం పార్టీ ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారికి ఎలాంటి ఆపదలో ఉన్న పార్టీ సహకరిస్తున్న తెలియజేశారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సయ్యద్ హాషిం, ఎండి సలీం, దండం పెల్లి సత్తయ్య, అవుట రవీందర్, కందుల సైదులు, ఎండి అక్రమ్, నెలగందరాశ లింగయ్య, పార్టీ శ్రేణులు పాల్గొని మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.

## అక్రమ రవాణా చేస్తున్న ఇసుక టిప్పర్ సీజ్

**కల్లూరు నవంబర్ 03(జనంసాక్షి)**
ఆంధ్రప్రదేశ్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తెలంగాణ, లోని కల్లూరు మండలంలో అక్రమంగా ఇసుక రవాణాచేస్తున్న టిప్పర్ను ఇసుకతో సహా సీజ్ చేసినట్లు ఎస్సై డి. హరిత తెలిపారు. ఆదివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నుండి ముత్తగూడెం మీదగా కల్లూరు మండలం రావడంతో విశ్వసనీయ సమాచార మేరకు పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. లారీ ఓనర్ చెప్పాడని డ్రైవర్ తెలంగాణలోకి తీసుకొచ్చి అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని ఇక్కడికి వచ్చినట్లు డ్రైవర్ చెప్పినట్లు తెలిపారు. అను మతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నందుకు టిప్పర్ను ఇసుకను సీజ్ చేసీ కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మిరప పంటలకు కొత్త ముప్పు
### వెస్టర్న్ బ్లాక్ త్రిప్స్ వ్యాప్తి

**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, గుడిమల్కాపురం గ్రామంలోని మిరప పంటల్లో వెస్టర్న్ బ్లాక్ త్రిప్స్ అనే కిటకాన్నీ గమనించారు.ఈ విషయాన్ని ఆంధ్ర లయోలా కాలేజ్ విద్యార్థులు రోగ నిర్ధారణ ఫీల్డ్ సందర్శనలో గుర్తించారు.కేవీకే శాస్త్రవేత్తలు ఏ.నరేష్,చి.నరేష్,పి.అక్షిత్ సాయి లు పరిశీలనలో పాల్గొన్నారు.శాస్త్రవే త్తల ప్రకారం,ఈ కీటకం చిన్న పరిమాణం లోనూ భారీ నష్టం కలిగిస్తుంది.ఇది పువ్వులపై దాడి చేసి వాటి పెరుగుదల తగ్గిస్తుంది.తీవ్ర దాడి జరిగినప్పుడు పువ్వులు ఊడిపోవడం,ఆకులపై వైపు ముడుచుకోవడం,ఫలాలు వికృతంగా మారడం వంటి సమస్యలు కనిపిస్తాయి. అదనంగా,ఈ త్రిప్స్ చిల్లీ లీఫ్ కర్ల్ వైరస్ వ్యాధిని వ్యాపింపజేస్తుంది.వెస్టర్న్ బ్లాక్ త్రిప్స్ లక్షణాలు ఆకుల దిగువ భాగంలో చిన్న,నలుపు రంగు పురుగులు కనిపిస్తాయి.ఆకులపై వెండి మచ్చలు లేదా చారల రూపంలో నష్టం కనిపిస్తుంది.పువ్వులు, పసిపండ్లపై మచ్చలు,కుళ్లినట్లు అవుతాయి. మొక్క పెరుగుదల తగ్గి, దిగుబడి తీవ్రంగా పడిపోతుంది.శాస్త్రవేత్తల సూచనలు పంట ల్లో స్టిక్కీ ట్రాప్స్(నీలం,పసుపు)ఏర్పాటు చేయాలి.ప్రతి ఎకరాకు వేప నూనె 100 మిల్లి లీటర్ల చొప్పున పిచికారీ చేయాలి. బ్రోఫ్లానిలైడ్ 300 జీ/యల్ ఎస్ సి (ఎక్స్‌పోనోస్) ఏ 34 మి.లీ./ఎకరాకు వాడాలి.ఎమామెక్టిన్ బెంజోయేట్ 1.5% o ఫిప్రోనిల్ 3.5% ఎస్ సి (ఏపెక్స్) ఏ 250 మి.లీ/ఎకరా పిచికారీ చేయాలి.ప్రతి ఎకరాకు వేపనూక 50 కిలోలు మట్టిలో కలపడం ద్వారా కీటక నియంత్రణకు సహాయపడుతుంది. శాస్త్ర వేత్తలు రైతులకు ఈ కీటకాన్ని ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు.వాతావరణంలో వేడి,పొడి పరిస్థితులు కొనసాగుతున్నందున త్రిప్స్ విస్తరణకు అనుకూలంగా మారిందని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు,లయోలా కాలేజ్ వ్యవసాయ విద్యార్థుల బృందం మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కల్లూరు లో వైభవంగా మంగళ కైశిక ద్వాదశి మహోత్సవం

**కల్లూరునవంబర్ 03(జనం సాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోనికప్పల బంధం రహదారి ప్రాంతంలో గల సీతారామచంద్ర స్వామి వారి భజన మందిరం లో మాలదాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మన గుడి కార్యక్రమంలో భాగంగా మంగళకైశిక ద్వాదశి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలదాసుల సంఘం నిర్వాహకులు మాట్లాడారు.ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో దళితుల్లో హిందూ మతం యొక్క గొప్పతనాన్ని వ్యాపింప చేయడం ముఖ్య ఉద్దేశంగా మన గుడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మంగళ కైశిక ద్వాదశి సందర్భంగా సాంప్రదాయపద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాలదాసుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలునంబూరి కనకదుర్గ కల్లూరు మండలం మాలదాసుల సంఘం అధ్యక్షులు గుంటక మోహన్ దాస్ నిర్వాహకులు కార్యవర్గ సభ్యులు గుంటక శ్రీనివాస్ దాస్ చింతలపూడి కృష్ణగుంటక ఉపేంద్ర పలువురు భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో సమాధుల వద్ద ప్రార్థనలు



**టేకులపల్లి, నవంబర్ 2 (జనంసాక్షి):** టేకులపల్లి మండలంలో క్రైస్తవులు పెద్దల సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలతో సమాధుల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, సులానగర్, ముత్యాలంపాడు, కోయగూడెం, సంపత్ నగర్, రామచంద్రుని పేట, టేకులపల్లి తదితర గ్రామాలలో సమాధుల పండుగను ఘనంగా నిర్వహించారు. చర్చిలో ఫాదర్ లతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో కాలే ప్రసాద్ రావు, ఆంతోటి రాకేష్, కాలే భాస్కరరావు, కాలే అభినయ్, సులానగర్లో ఉల్లోజు, బల్లెం, ఉండేటి, కుమ్మరి, కర్లపూడి, తోడేటి, మాలప్రోలు, చిలక బత్తిని తదితరు కుటుంబాలు చెందిన క్రైస్తవులు, మత గురువులు,క్రైస్తవ భక్తులు పెద్దల సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ఎమ్మార్వో కి వినతి పత్రం..



**సంస్థాన్ నారాయణపురం. నవంబర్ 3. (జనంసాక్షి):**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణ పురం మండల కేంద్రంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి, బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ, ధర్మసమాజ్ పార్టీ, బీసీ సంఘాల మద్దతుతో నారాయణపురం మండల ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన 42% బీసీ రిజర్వేషన్స్ అమలు గురించి వెనువెంటనే ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోదం పొందేలా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ శీతాకాల సమావేశంలో 9వ షెడ్యూల్లో చేర్పించి, రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు దైవ శాసనమైన పార్లమెంట్లోనే చట్టం చేసి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజలకు బహుమానంగా ఇవ్వాలని ,బీసీలకు 42% చట్టసభల్లో స్థానిక సంస్థల్లో ఆర్థికం గా సామా జికంగా సాంస్కృతి కంగా రిజర్వేషన్లు కేటాయించి బీసీలను వెనుకబడిన ఉన్నటువంటి వర్గాలన్నిటిని బీసీ క్లాసిఫికేషన్ ద్వారా సమన్యాయం జరుగుతుందని బడ్జెట్లో కూడా వారి కేటాయించిన బడ్జెట్ పూర్తిగా విడుదల చేసి వారిని ఆర్థికంగా బలపరచాలని ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ జిల్లా కన్వీనర్ శాంతి కుమార్,జిల్లా నాయకులు గాలయ్య, లింగస్వామి, ఎంజెఎస్ నాయకులు జలంధర్, మండల నాయకులుకిరణ్,సందీప్,నాగేష్శివాజీ,సం దీప్, నరేష్,అరుణ్,మధు,తదితరులుపాల్గొన్నారు.

# పోలోజు పుల్లయ్య చారి మృతి బాధాకరం

○ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి, మండల నాయకులు ఉప్పల లింగస్వామి..





సంస్థాన్ నారాయణపురం. నవంబర్ 3 (జనం సాక్షి):నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పోలోజు పుల్లయ్య చారి ఉత్తిరీత్యా గత కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ వెళుతూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు గత కొద్దిరోజులుగా మృత్యువుతో పోరాడుతూ నిన్న ఆదివారం తుది శ్వాస విడిచారు ఈరోజు వారి కుటుంబాని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి, మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచాల ఇమాలి, ఎండి ఆజారుద్దీన్, పెద్ద గోని వెంకటేష్, పోలోజు మధుచారి తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు. తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి నవంబర్ 3 (జనంసాక్షి)**
తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మెయిన్ రోడ్ పై ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ అధికారులు ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వరి పంటకు ఎకరాకు 25 వేల రూపాయలు పత్తి పంటకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు హడావుడిగా ఏర్పాటు చేసి పట్టించుకోవడంలేదని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలన్నారు. ఇటీవల వర్షాలకు అధ్వానంగా మారిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ దయానందంకు అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దొంగరి శ్రీనివాస్. గుండగాని దుర్గయ్య. కేతిరెడ్డి గోపాల్ రెడ్డి. రాములు. సోమన్న. దూదిగాని లింగయ్య. వీరోజీ. మహేందర్. భాస్కర్. వెంకటేష్.. సాయి కిరణ్.. పెద్దోవెంకటేష్. పాషా. నరేష్ నాయక్.. అలిజార్. తో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.





# సిఐటియు 13 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

### జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

**పి.ఏ.పల్లి,నవంబర్ 03(జనంసాక్షి)**
నవంబర్ 29,30 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలోజరగబోయే సిఐటియు నల్గొండ జిల్లా 13 వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.సోమవారం అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నవంబర్ 29,30 తేదీల్లో నల్లగొండలో జిల్లా 13వ మహాసభలు జరగనున్నాయని,ఈ మహాసభకు జిల్లావ్యాప్తంగా ఎంపిక చేయబడిన 350 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.29న కార్మిక మహా ప్రదర్శన ఉంటుందని అన్నారు.ఈ మహాసభల్లో నల్గొండ జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కునే సమస్యలపై చర్చించి ఒక భవిష్యత్తు పోరాట కార్యచరణను రూపొందించనున్నామని అన్నారు. కార్మిక వర్గానికి కనీస వేతనాలు ఉద్యోగ భద్రత,పర్మినెంట్,పీఎఫ్, ఈఎస్ఐ,పని గంటల హక్కుల కోసం పోరాడుతుంటే ఉన్న హక్కుల్ని కాలరాసే కుట్రలు మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాల తో పాటు కార్మిక సమస్య లను ఈ జిల్లా మహాసభల్లో చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమం రూపొందించనున్నామని అన్నారు.మహాసభలను జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య,నాయకులు బుర్రి కొండల్,భూతం యాదయ్య, రామస్వామి,శ్రీను,శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

సమర్పించాలని అన్నారు.హుజూర్ నగర్ లో అక్టోబర్ 25న జరిగిన మెగా జాబ్ మేళాను విజయవంతం చేసిన జిల్లా అధికారులను అభినందించారు.జిల్లా అధికారుల కృషి ఫలితంగానే జాబ్ మేళా విజయవంతం అయినట్లు తెలిపారు.మెగా జాబ్ మేళా విజయవంతంలో డిఆర్డిఏ, ఇండస్ట్రీస్, హుజూర్ నగర్, కోదాడ ఆర్డీఓలు, హుజుర్ నగర్ మున్సిపాలిటీ, ఫైర్ శాఖ, జిల్లా ఆడిట్, మత్స్యశాఖ, ఫారెస్ట్, డిటిడిఓ, ఎంప్లాయిమెంట్ శాఖలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.డిఆర్డిఏ పిడి వివి అప్పారావుకు, జిల్లా ఇండస్ట్రీస్ అధికారి సీతారాం నాయక్ కు, షెడ్యూల్ తెగల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ కు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబంధించి 19 దరఖాస్తులు,ఎంపిడిఓలకు 4, డిపిఓకు 2, మిగిలిన 42 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 67 ధరఖాస్తులు వచ్చాయని అన్నారు. వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఈఓ అశోక్, సంక్షేమ అధికారులు నరసింహారావు, శంకర్, శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డి.శ్రీనివాస్, హౌజింగ్ పీడీ సిద్ధార్థ, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల రైల్వే బ్రిడ్జి అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ జామ్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**నల్లగొండ, నవంబర్ 3 (జనంసాక్షి)**
గత కొన్ని రోజులుగా కురుసిన వర్షాల కారణంగా చిట్యాల రైల్వే బ్రిడ్జి అండర్ పాస్ వద్ద నీరు నిలవడంతో వాహనరాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగడంతో నేషనల్ హైవే,ఫైర్, రెవిన్యూ,మున్సిపాలిటీ తదితర సంబంధత అధికారుతో నీరు నిలవడానికి గల కారణాల పై సంబంధత అధికారులతో చర్చించి ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయాలని, అక్కడ నీరు నిలవకుండా శాశ్వత ఏర్పాట్లు చేసేలా సంబంధిత అధికారులకు చూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,నార్కట్ పల్లి సీఐ నాగరాజు,ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య,వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# అప్పుల బాధ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య

**పి.ఏ.పల్లి,నవంబర్ 3(జనంసాక్షి)**



గుడిపల్లి మండలం భీమనపల్లి గ్రామంలో విషాదం నెలకొంది.గ్రామానికి చెందిన నాంపల్లి వెంకన్న మృతిచెందారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు,అప్పుల భారం కారణంగా తీవ్ర మనోవేదనకు గురైన ఆయన,ఈ సమస్యలను తట్టుకోలేక మృతి చెందినట్టు సమాచారం.వెంకన్న గ్రామంలో అందరితో అన్యోన్యంగా, సహాయక భావంతో మెలిగే వ్యక్తిగా పేరుపొందారు.ఎవరైనా ఇబ్బందిలో ఉన్నా ముందుండి తోడ్పడే మనసున్న వ్యక్తిగా ఆయనను గ్రామస్థులు గుర్తుచేసుకుంటున్నారు. ఆయన ఆకస్మిక మరణంతో గ్రామమంతా విషాదం నెలకొంది.ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రభుత్వం వారి కుటుంబానికి సహాయం అందించాలనీ గ్రామస్తులు కోరుతున్నారు.

### 42 శాతం రిజర్వేషన్ అమలు పరచి పార్లమెంట్లో

# కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించాలి



**నేరేడుచర్ల( ప్రజాసాక్షి) :**
రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు బిసి,ఎస్సీ ఎస్టీ, జాక్ 42 శాతం రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండల కేంద్రంలో తహసీల్దార్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిసి,ఎస్సీ ఎస్టీ, జాక్ నాయకులు మాట్లాడుతూ,42 శాతం బిసి రిజర్వేషన్ అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో విద్య ,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇస్తామని హామీ మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అఖిల పక్షమును ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని రాబోయే శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.42 శాతంలో వర్గీకరణ చేసి అత్యంత వెనుకబడిన వారికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు సబ్ ప్లాన్ అమలు చేస్తామని 9,200 కోట్లు కేటాయించి కేవలం 2000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.రాబోయే బడ్జెట్లో 40 వేల కోట్లు ఖర్చు చేయాలని,నామినేటెడ్ పదవులలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, వారికి తగు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో,బీసీ ,ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు, కుల సంఘం నాయకులు, బొడ్డుపల్లిసుందరయ్య,ధనుంజయ నాయుడు, ముషం నరసింహ,యామిని వీరయ్య,గుర్రం మార్కండేయ,కొప్పు లక్ష్మీనారాయణ ,చిలక రాజు శ్రీను,రాపోలు నవీన్,అవిరెండ్ల నాగేంద్రబాబు, ఇంజమూరి వెంకటయ్య,పిల్లలమర్రి పుల్లారావు, కాపర్తి శ్రీనివాస్,గోపిశెట్టి సతీష్,కొమ్రరాజు లక్ష్మయ్య, బత్తిని శ్రీనివాస్, కొప్పు రామక్రిష్ణ, మిడిశెనమెట్ల సతీష్,తిక్కల శ్రీకాంత్ ,ఎర్రమాద చంద్రమౌళి, భోగి శెట్టి వెంకన్న,చిట్టిపోలు శ్రీనివాస్,తిరుమలగిరి నగేష్,ఎర్రమాద పెద్ద సైదులు, కొండా బాలకృష్ణ,కొమ్రరాజు వెంకట్, నామ రవి, తదితరులు పాల్గొన్నారు.



## సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం

**కారేపల్లి, నవంబర్ 03 (జనంసాక్షి) :**
విద్యార్థులకు సమయం ఎంతో విలువైనదని దానిని సద్వినియోగం చేసుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు డీ.శ్రీరాం రంజీత్, డీ.సుధాకర్‌లు అన్నారు. సోమవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో ఇన్స్పైర్ అండ్ ఇగ్నిటీ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ విజయకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపుణులు మాట్లాడుతూ విద్యార్థులకు పాజిటీవ్ థింకింగ్, టైం మేనేజ్‌మంట్, లక్ష్య నిర్ధేశం ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరు జీవన నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపోదించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యపకేతర సిబ్బంది పాన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఏడీఈ కే. శ్రీకాంత్



**రామన్నపేట, నవంబర్ 3 (జనంసాక్షి):**
విద్యుత్ వినియోగదారులకు సమస్యలు లేకుండా మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ ఏడీఈ కే. శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవ%శీ%లో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ వినియోగ సామర్థ్యం పెంపు కోసం ఐఎస్ఐ ప్రమాణాలు కల్గిన పంపు సెట్లను, కేపాసీటర్లను వాడాలని సూచించారు. వినియోగదారులు విద్యుత్ను పాదుపుగా వాడుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈలు యం. కోటేశ్వర్ రావు, జె.నర్సింహ ఏఏఓ డి.మోతీరాం, సబ్ ఇంజనీర్లు పి.వేణుగోపాల్ రెడ్డి, వి . సందీప్ సిబ్బంది ఎండి. చాంద్, కె స్వాతి, మీర్జా అర్షద్ బేగ్, ఎండి అస్లామ్ తదితరులు పాల్గొన్నారు.





శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మర్రిగూడ, నవంబర్ 3(జనం సాక్షి)**
శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో శివన్నగూడ మరియు కుదాబక్షిపల్లి గ్రామాలలో సోమవారం ధాన్యం కొనుగోలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ బాలం నరసింహ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా మర్రిగూడ ఎమ్మార్వో శ్రీనివాస్ , మానిటరింగ్ ఆఫీసర్ శరత్ , మండల వ్యవసాయ అధికారి మల్లేష్ , వ్యవసాయ విస్తరణ అధికారులు అరుణ మరియు సుజాత, సంఘ డైరెక్టర్లు మరియు రైతులు, సంఘ సెక్రటరీ మధుకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన వ్యవసాయ కూలి

### ఖమ్మం ఆసుపత్రికి తరలింపు



**కారేపల్లి, నవంబర్ 03 (జనంసాక్షి) :**
వ్యవసాయ పనులకు వెళ్ళిన కూలి పాము కాటుకు గురైన ఘటన కారేపల్లి మండలం గేటుకారేపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. కారేపల్లి భరత్‌నగర్‌కు చెందిన మైప స్వరూప గేటుకారేపల్లికి చెందిన రైతు పత్తిచేనులో పత్తి తీయటానికి కూలికి వెళ్ళింది. పత్తి తీస్తుండగా చేనులో ప్రమాదావశాత్తు రక్తపింజర పాముపై కాలు వేయటంతో అది కాటు వేసింది. దీంతో బాధితులు కేకలు వేయటంతో ఆమెను కారేపల్లి పీహెచ్‌సీకి తరలించి చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం 108లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**కారేపల్లి, నవంబర్03(జనంసాక్షి) :**
లారీ సడన్ బ్రేక్ వేయటంతో దాని వెనక వస్తున్న మోటర్ సైకిల్ అదుపుతప్పి దానిపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తు గాయపడిన ఘటన సోమవారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం వద్ద చోటుచేసుకుంది. గోవింద్‌తండాకు చెందిన బర్మావత్ వినయ్, బర్మావత్ విఘ్నేశ్వరి లు ఇల్లందు నుండి స్వంత గ్రామం గోవింద్‌తండాకు వస్తున్నారు. ఈక్రమంలో అప్పాయిగూడెం వద్ద ముందు లారీ వెనకు ఈ ప్రయాణిస్తున్న మోటర్ సైకిల్ వెళ్తుండాగా లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనక ఉన్న మోటర్ సైకిల్ అదుపుతప్ప క్రింద పడింది. దీంతో విఘ్నేశ్వరి తీవ్రగాయాలు అయ్యాయి. బాధితులను ఖమ్మం అసుపత్రికి తరలించారు.

## పిల్లలమర్రి శివాలయాలకు బారులు తీరిన భక్తజనం



**సూర్యాపేట (జనంసాక్షి):**
కార్తీక సోమవారం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ ఎరకేశ్వర, శ్రీ నామేశ్వర స్వామి శివాలయాలకి భక్తులు బారులు తీరారు.పంచామృతాలతో రుద్రభిషేకం చేసి రుద్రాక్షాలతో కన్నులపండువగా అలంకరణ చేశారు.మహిళా భక్తులు దేవాలయాల ప్రాంగణంలో, ఉసిరి చెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించారు.శివ, అయ్యప్ప, ఆంజనేయ స్వామి దీక్షా స్వాములు భజనలు, కీర్తనలు చేశారు.

## 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేత

**కనగల్, నవంబర్3(జనం సాక్షి)**
రాష్ట్రంలో కుల గణన చేపట్టి బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొంద వైఖరి అవలంబిస్తున్నాయని పేర్కొంటూ నలభై రెండు శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి పిలుపుమేరకు మండలంలో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తాసిల్దార్ పార్వతమ్మకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి జిల్లా బాధ్యులు పుల్లెల పరమేష్, వినోద్, బురి రవి, విజయ్, సుధాకర్, సుఖేందర్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లో ఇక ఆకలి కేకలు ఆకలి భాధలు ఉండవు

### సాయి కిరణ్ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజా ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం



**భువనగిరి, నవంబర్ 3(జనంసాక్షి)**
కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక ప్రతి నిరుపేద బిడ్డ కు రేషన్ కార్డు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే, ఈరోజు ప్రతి పేదవాడు కిరాణా దుకాణం వెళ్లకుండా రేషన్ షాప్ లో ఇచ్చే సన్న బియ్యం తో కడుపు నిండా తింటున్నారు.అదేవిధంగా రాబోయే రోజుల్లో పప్పు చక్కెర కూడా పంపిణీ చేయడానికి కార్యాచరణ సిద్ధం అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఇక ఆకలి కేకలు, ఆకలి భాధలు ఉండకుండ ఉండడానికి తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం గా ఉంది. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ఈ రోజు అర్బన్ కాలనీ లో ఉచితంగా సంచుల్లో రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం అందిస్తుందని చెప్పారు.రేషన్ లబ్ధిదారులు రేషన్ బియ్యం తీసుకుపోవడానికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చోరవతో ఉచితంగా బ్యాగులు కూడా అందిస్తుందని చెబుతూ పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ఇట్టి సన్న బియ్యం లో అధిక పోషకాలు కూడా ఉంటాయి అని వివరించారు. పేద ప్రజలు సన్నబియ్యాన్ని సంబరంగా తింటున్నారని హర్షం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో కృష్ణ,మహేష్, అరుణ్ తదితరులు పాల్గున్నారు.

# రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

- తడిసిన పత్తి, ధాన్యాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- చలో కలెక్టరేటను జయప్రదం చేయండి
- అఖిల భారత రైతు కూలీ సంఘం



**టేకులపల్లి, నవంబర్ 3 (జనంసాక్షి):** ఆరుగాలం కష్టించి రైతు పండిస్తున్న పంటలకు ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు చీడపీడలతో పెట్టుబడులు మరింత భారం కాగా చివరకు పండించిన పంట చేతి కందేసరికి అకాల వర్షాల మూలాన పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలు తడిసి ముద్ద అవుతున్నాయి. అన్నదాతలు అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నారు. అలాంటి రైతుల పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని, తడిసిన మొక్కజొన్న లను, వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తిని సి సి ఐ ద్వారా కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్) మండల కమిటీ డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు వారి ఆధ్వర్యంలో సోమ వారం ముత్యాలంపాడు, పెట్రామ్ చెలక గ్రామాలలో రైతులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భుక్య హర్జా, భూక్యా నర్సింగ్ మండల అధ్యక్ష, కార్యదర్శి ఎట్టి నరసింహా రావు, గుగులోత్ రామచందులు మాట్లాడుతూ ప్రభుత్వం సీసీఐ కొనుగోలు ప్రారంభించినప్పటికీ తేమ శాతం పేరుతో పత్తిని కొనుగోలు చేయడం లేదని అన్నారు. తడిసిన మొక్కజొన్న, పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తారీఖున కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాకు రైతుల అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రాములు, రామ్మూర్తి, కిషన్, మోతి లాల్, భీక్యా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలి

## టీఎస్ జెపి వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని కోరుతూ ఈ నెల రెండవ వారంలో అన్ని జిల్లా కేంద్రాలలో నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి సోమవారం ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు. అహర్నిశలు ప్రజలకు,ప్రభుత్వానికి సమాచారం అందజేస్తున్న జర్నలిస్టులకు రాష్ట్రంలో నిలువనీడ లేకుండా పోతుందని, జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించే నాధుడే కరువయ్యారని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడానికి ప్రధానంగా జర్నలిస్టుల సంఘాలలో ఐక్యమత్యం లేకపోవడం ఒక కారణమని అన్నారు. కొన్ని ప్రాంతాలలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం భవనాలు నిర్మించడానికి ముందుకు వచ్చినప్పటికీ,వివిధ యూనియన్ల నాయకుల విధానంతో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ముందుకు వచ్చిన వారు సైతం, వారి ఆలోచనను విరమించుకునేలా కొంత మంది చేయడం విచార కరమని తెలిపారు. ఇకనైనా అన్ని యూనియన్ల సంఘాల నాయకులు ఏకతాటి పైకి వచ్చి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని, రాబోయే తరానికి చక్కటి బాటలు వేయాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. నవంబర్ రెండో వారంలో సూర్యాపేట నుండి ప్రారంభించబోయే నిరాహార దీక్ష కార్యక్రమానికి అన్ని యూనియన్ల, ప్రజాసంఘాల, పార్టీల,కుల సంఘాల మద్దతును తీసుకుంటామని తెలిపారు.

# అక్రమ లేబుళ్లతో వాటర్ బాటిళ్ల రవాణా

## ఐఎన్ డి డ్రింకింగ్ వాటర్ పై పోలీసుల దాడి

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హోటల్ పేర్లతో అమ్మకాలు




**చౌటుప్పల్ నవంబర్ 3 (జనంసాక్షి)** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ వివిధ రకాల హోటళ్ల లేబుళ్లతో వాటర్ బాటిళ్లను తయారు చేసి అక్రమంగా రవాణా చేస్తున్న ఒక సంస్థపై పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తాళ్ల సింగారం గ్రామంలోని ఐఎన్డి డ్రింకింగ్ వాటర్ కంపెనీ తమ సొంత లేబుళ్లకు బదులుగా,పలు హోటళ్ల పేర్లతో వాటర్ బాటిళ్లను తయారు చేసి రవాణా చేస్తున్నట్లుగా పోలీసులకు సోమవారం సమాచారం అందింది. దీంతో సిఐ ఆదేశాల మేరకు పోలీసులు వాటర్ సంస్థ వద్దకు వెళ్లి తనిఖీలు నిర్వహించారు. నిందితుడు తోటకూరి లోకేష్ ఐఎన్డి డ్రింకింగ్ వాటర్ విక్రయించడానికి లైసెన్స్ తీసుకున్నప్పటికీ, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, ప్రజలను మోసం చేస్తూ వివిధ హోటళ్ల లేబుళ్లతో వాటర్ బాటిళ్లను అమ్ముతూ అక్రమంగా లాభాలు పొందుతున్నాడు. ఒకే సంస్థలో తయారైన నీటిని, వేర్వేరు బ్రాండ్ల పేర్లతో విక్రయించడం ద్వారా వినియోగదారులను తప్పుదారి పట్టిస్తున్నాడు. వివిధ రకాల 74 హోటల్ లేబుల్స్,టీడీఎస్ మిషన్, పిహెచ్ మిషన్,12 డిఫరెంట్ వాటర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు లోకేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# సన్మార్గంలో జీవించేందుకే భక్తి మార్గం



**హుజూర్ నగర్, నవంబర్ 3 (జనంసాక్షి):** ప్రతి మనిషి తన జీవిత చరమాంకంలో సన్మార్గంలో జీవించేందుకే భక్తి మార్గం ఎంచుకోవడం జరుగుతుందని పట్టణ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ మధిర ప్రతాపరెడ్డి లు అన్నారు. హుజూర్ నగర్ పట్టణానికి చెందిన అయ్యప్ప మాల ధారణ గురు స్వామి గొట్టే రాము ఆధ్వర్యంలో సోమవారం వివిధ రకాల మాల ధారణ స్వాములకు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి మనిషి జీవన ప్రమాణం మెరుగుపరుచుకునేందుకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ ప్రయాణంలో అలసిపోతున్న ప్రతి ఒక్కరు ఈ తరహా భక్తి మార్గంలో వివిధ రకాల దీక్షలు చేపట్టడం వల్ల శారీరకంగా, మానసి కంగా మెరుగుపడటంతో పాటు ప్రతి మనిషి ప్రవర్తనలో కూడా సత్ఫలితాలు, మార్పులు సంభవిస్తాయన్నారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గం ద్వారా చక్కటి జీవనాన్ని కొనసాగించాలని కోరారు. అనంతరం సుమారు 500 మంది భక్తులకు అన్నసంతర్పణ గావించి పలువురు గురుస్వాములను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎం. రాంగోపి, గురుస్వాములు బత్తిని శ్రీనివాస్ గౌడ్, భూతం గిరి, జి. వెంకట నారాయణ, పిట్టల గురవయ్య, శేష గిరేంద్ర రాజు, ఆడిస్తా గురుస్వామి , కీత రామారావు, బత్తిని అప్పారావు, గొట్టె కిరణ్ యాదవ్, తండు ప్రసాద్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు రాతికింది రాంబాబు, ధేనుమకొండశేషంరాజు , భూతం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో ప్రభుత్వం విడుదల చేయాలి




నేరేడుచర్ల **నవంబర్ 3 (జనంసాక్షి):** .ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో తెలంగాణలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు సోమవారం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో (టిటిడి పిఎంఏ) ఆధ్వర్యంలో నిరవధిక బంద్ కు పాటించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో దాదాపుగా ప్రత్యక్షంగా పరోక్షంగా 50 వేల ఎంప్లాయిస్ కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోజున రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి ఉన్నది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రైవేటు కళాశాలలు, విద్యార్థులు ,యాజమాన్యాలు కీలక భూమిక పోషించాయి. తెచ్చుకున్న రాష్ట్రంలో కళాశాలలు మూతపడే పరిస్థితి రావడం చాలా దారుణమైన పరిస్థితి. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలి అంతవరకు మా డిగ్రీ కళాశాలలు నిరవధిక బంద్ విరమించేది లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, సతీష్, శ్రీధర్, శ్రీనివాస చారి, నాగ ప్రసాద్ , నగేష్ లు ఉన్నారు.

# ఘనంగా కార్తీక సోమవారం పూజలు



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): కార్తీక మాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో సోమవారం భక్తులు తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. కాసరబాద్ రోడ్డులోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, తహశీల్దార్ రోడ్ లోని విశ్వనాథ స్వామి దేవాలయం, విద్యానగర్ చౌరస్తాలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం, పాత బస్టాండ్ రోడ్ లోని సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతోషిమాత దేవాలయంలో వేం చేసి ఉన్న శ్రీసత్య సాంబశివస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వహస్తాలతో అభిషేకాలు నిర్వహించుకున్నారు. కార్తీకమాసంలో విశేషమైన శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభిషేకం, శివలింగాకృతిలో దీపోత్సవం, ఆకాశపూజ దీప పూజలు నిర్వహించారు. భక్తులకు కార్తీక పురాణాన్ని వివరించారు.



## జిల్లా స్థాయి క్విజ్ గెలిచిన తేజ విద్యాలయ విద్యార్థులు

**కోదాడ,( జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా స్థాయి క్విజ్ పోటీలు సోమవారం కోదాడ పట్టణంలో మేళ్లచెరువు కాశీనాథం మినీ ఫంక్షన్ హాలునందు జరిగాయి. వీటిని ఇంటెక్ ఛాప్టర్ నిర్వాహకులు అనురాధ రెడ్డి క్విజ్ మాస్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ మరియు కల్చరల్ హెరిటేజ్ సంస్థ వారు పాఠశాల స్థాయిలో 7 తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు భారతీయ చరిత్ర మరియు సంస్కృతి గురించి అవగాహన కల్పించడానికి ఈ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారు. సోమవారం జరిగిన క్విజ్ పోటీల్లో తేజ విద్యాలయ విద్యార్థులు వి. రిషిక గాయం రేఖశ్రీ విజేతలుగా నిలిచారు. ద్వితీయ స్థానంలో తేజ విద్యాలయ 9వ తరగతి విద్యార్థులు నితీష్ రాజ్ మరియు అఫ్నాన్ జట్టు నిలిచారు. విజేతలు నవంబర్ 7వ తేదిన హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారు. ఈ పోటీల్లో గెలిచిన విజేతలకు ఇంటాక్ కన్వీనర్ అనురాధ రెడ్డి ట్రోఫీ అందజేయడం జరిగింది. విద్యార్థులను ప్రిన్సిపాల్ రమాదేవి అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ



**ఖమ్మం, నవంబర్ 3, (జనంసాక్షి) :**
ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కొణిజెర్ల మండలానికి చెందిన నారీ మహిళా సేవా సంఘం సభ్యులు తమకు స్వయం ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధికి అధికారికి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన వాకర్స్ సాగర్ కాల్వ పక్కన ఉన్న రహదారి వద్ద ప్రజలు బహిరంగ మలవిసర్జన చేస్తున్నారని, దీనిని నివారించి అక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ ఎంపీడీవో కు రాస్తూ ఓడిఎఫ్ స్టేటస్ చెక్ చేసి అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలేం మండలం జింకల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ సాబ్ 1979 లో ప్రభుత్వం అసైన్మెంట్ భూమి సర్వే నెంబర్ 262 నందు రెండు ఎకరాల ఇరవై గుంటల భూమి ఇచ్చారని, నేటి వరకు ఆ భూమి చూపించ లేదని తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ పరిశీలించి నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సింగరేణి మండలానికి చెందిన కె. సురేష్ తమ ఇంటి స్థలాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ.ఎల్.ఎస్.ఏ. కార్యదర్శికి రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెనుబల్లి మండల కేంద్రం బిసి కాలానికి చెందిన జి. కళావతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 1998 నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనకు మే నెలలో 9500 జీతం వచ్చిందని, జూన్ నెల నుంచి తనతో వెట్టి చాకిరి చేయించుకుని 3000 ఇస్తామని పంచాయతీ కార్యదర్శి బెదిరిస్తున్నారని, తనకు పూర్తి జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ పెనుబల్లికి రాస్తూ విచారణ చేసి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింథటిక్ ట్రాక్ 9 కోట్ల నిధులపై విచారణ జరిపించాలి

## సీపీఎం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్



**ఖమ్మం, (జనం సాక్షి):**
ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారుల కోసం తలపెట్టిన సింథటిక్ ట్రాక్ కోసం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 9 కోట్లు విడుదల చేసిన నిధల పనులపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ బృందం పటేల్ స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రధానమైన నగరాల్లో భాగంగా ప్రభుత్వ నిధులతో క్రీడాకారులకు తగిన నైపుణ్యం పెరగటానికి నిధులు విడుదల చేశారని దానిలో భాగంగా ఖమ్మం పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ కోసం తొమ్మిది కోట్ల రూపాయలు కేటాయించారని తెలిపారు. ట్రాక్ నిర్మాణ పనులు కోసం నిధులు ఇంత పెద్ద ఎత్తున విడుదల చేసినా ట్రాక్ పనులు నత్తనడకన సాగుతున్నాయి అని విమర్శించారు. ట్రాక్ పనులు కోసం ఖర్చు తక్కువగా వుంటుంది అని అధికారులకు తెలిసినా నిధులు అధికంగా విడుదల కావడం పైగా నత్తనడకన పనులు కొనసాగటంపై విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో కూడా రెండు కోట్లతో చేపట్టిన పనుల్లో దుర్వినియోగం జరిగింది అని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పటేల్ స్టేడియం ట్రాక్ నిధులపై, జరిగిన పనులపై విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు. కమిషనర్, మేయర్, అధికారులు జరుగుతున్న పనుల నాణ్యతపై దృష్టి సారించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు %ాఖ% మీరా సాహిబ్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, పి రమ్య, యర్రా రంజిత్ , జె వెంకన్న బాబు, గాలి వెంకట్రాది, పోతురాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో తీరిన నీటి సమస్య

## నరేందర్ రాజు సౌజన్యంతో ఆర్ఓఆర్ ప్లాంట్ కు మరమ్మతులు





**చంద్రుగొండ, నవంబర్ 3 (జనంసాక్షి ):**
చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంచినీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని అదే పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయురాలు రాజశ్రీ ద్వారా ఆమె సోదరుడు ఏఎస్ఐసి డిజైన్ వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర రాజు తెలుసుకొని తన తండ్రి సత్యనారాయణ రాజు జనాపకార్థం రూ55 వేలు అందించారు. వీటితో గతంలో మరమ్మత్తులు గురైన ఆరో వాటర్ ప్లాంట్ ను వినియోగంలోకి తీసుకువచ్చి విద్యార్థుల మంచినీటి సమస్యను తీర్చారు. ఈ వాటర్ ప్లాంట్ ను సత్యనారాయణ రాజు జడ్పీహెచ్ఎస్ తిరువూరు బాల్కొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి ఎం సి చంద్రుగొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్ర రాజును విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తమ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.



## ఇలా జాతీయ రహదారి పై పాడి గేదలు మేపటం

# మహా ప్రమాదం సుమీ..

**పెనుబల్లి, నవంబర్ 3(జనం సాక్షి ):**
రైతుల నిర్లక్ష్యం,అశ్రద్ధ మూగజీవాలు పాలిట శాపంగా మారుతున్నాయి. పెనుబల్లి బైపాస్ రోడ్డుగా ఉన్న జాతీయ రహదారి పశువుల ప్రమాదాలకు నిలయంగా మారుతుంది.నిత్యం చిన్న వాహనాల నుండి భారీ వాహనాల వరకు అత్యంత వేగంగా ప్రయాణించే జాతీయ రహదారి మధ్యలో పాడి గేదలను రైతులు మేపటం ఎంతో ప్రమాదకరం. ముంచుకొచ్చే ప్రమాదం తెలియని పాడి పశువులు అకస్మాత్తుగా వేగంతో వెళుతున్న వాహనాలకు అడ్డు తగిలినప్పుడు ఊహించని భారీ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇటువంటి ప్రమాదాలు వేసవిలో ఎక్కువగా జరుగుతుంటాయి.వేలాది రూపాయల విలువ చేసే పాడి గేదలు అర్ధాంతరంగా మృత్యువాతకు గురవుతున్నాయి. మధ్య తరగతి రైతులకు తీరని మనోవేదనకి గురవుతున్నారు. పాడి పశువుల పెంపకం ద్వారా ఎంతోమంది రైతులు జీవనోపాధి పొందుతున్నారు.ఇలాంటి పాడి గేదలను జాతియ రహదారుల పై మేపడం, వదిలేయడం ఎంత ప్రమాదమో పాడి గేదలను పెంచే రైతులు గ్రహించాలి. జాతీయ రహదారి డివైడర్ మధ్యలో పిచ్చి మొక్కలు, పచ్చగడ్డి ని తీసివేయకుండా అలానే ఉంచడం,రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ నామ మాత్రంగా చేసి చేతులు దులుపుకోవడం సర్వసాధారణమైంది. జాతీయ రహదారుల నిర్వహణ చూసే సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే ఇందుకు కారణం.నిర్లక్ష్యం మూలంగా పిచ్చి మొక్కలు, పచ్చ గడ్డి మొలిసి పాడి గేదెలను ఆకర్షిస్తున్నాయి. జాతీయ రహదారికి ఇరువైపులా నిర్మించిన కాలువలు నాసిరకంగా ఉండటంతో వాటిపై వేసిన కాంక్రీట్ మూతలన్నీ పగిలిపోతున్నాయి. దీనివల్ల డ్రైనేజీల్లో కూడా పశువులు పడిపోతున్నాయి.



జనంసాక్షి

# కలెక్టర్ కాళ్లు మొక్కినా.. పత్తి రైతు

## తేమ సాకుతో పత్తి కొనడం లేదు అని రైతు ఆవేదన



**మర్రిగూడ, నవంబర్ 3 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కాళ్లు మొక్కినా పత్తి రైతు, అరుగలం కష్టపడి పండించిన పంటనుతేమ సాకుతో కొనడం లేదు అని సిసిఐ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఇబ్బందుల పాలు చేస్తున్నారనిపత్తి రైతు వీరమళ్ళ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మర్రిగూడ మండలం లోని ఎరుగండ్లపల్లిలోని లక్ష్మీ నరసింహ ఆగ్రో కాటన్ మిల్లును జిల్లా కలెక్టర్ సోమవారం సందర్శించారు. ఎరుగండ్లపల్లి గ్రామానికి చెందిన రైతు వీరమళ్ళ కృష్ణయ్య తేమ శాతం ఎక్కువగా ఉందనే సాకుతో పత్తి కొనుగోలు చేయడం లేదని, న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్ కాళ్లపై పడి వేడుకున్నాడు. దీంతో కలెక్టర్ వెంటనే మిల్లు యాజమాన్యాన్ని పిలిచి రైతులను ఇబ్బంది పెట్టకుండా పత్తి కొనుగోలు చేయాలని ఆదేశించారు.

# మంత్రి ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలి

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి



**మునగాల, నవంబర్ 3(జనంసాక్షి):**
మసక బారిన తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో మంత్రి ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అసత్య ఆరోపణలు మానుకోవాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి నిరుద్యోగి స్వప్నం ఉద్యోగం సంపాదించడమేనని, అన్ని అర్హతలు ఉండి కూడా హైదరాబాదు నగరంలో ఉద్యోగం దొరుకుతుందన్న ఆశలేదని, ఇటువంటి పరిస్థితుల్లో పట్టణాలు, గ్రామీణ ప్రాంత యువత ముంగిటికే హైదరాబాదులోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని కల్పిస్తూ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగమేళాలు నిర్వహిస్తూ, దాదాపు 24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపిందని అన్నారు. మారుతున్న పరిస్థితులకనుగుణంగా సివిల్ సప్లై సంస్థ బిజినెస్ మోడల్ ని తయారు చేయవలసిన అవసరతను గూర్చి మంత్రి అభిప్రాయపడ్డారని, ఇది ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జిల్లా అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల అధికార ప్రతినిధి వేనపల్లి వీరబాబు, గన్న నరసింహారావు, తాడువాయి సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదారావు, కలకోవ గ్రామ శాఖ అధ్యక్షుడు పనస శంకర్, కాసర్ల వెంకట్, జిల్లెపల్లి శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవ్ పార్టీలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## సీఐ జి. మన్మధ కుమార్

## ఫామ్ హౌస్‌లు, రిసార్ట్స్ యజమానులకు నోటీసులు జారీ



చౌటుప్పల్ నవంబర్ 3(జనం సాక్షి )
పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ఫామ్ హౌస్‌లు, రిసార్ట్స్ యజమానులు అక్రమ కార్యకలాపాలకు తమ ప్రాంగణాలను వేదికగా మార్చవద్దని సీఐ జి. మన్మధ కుమార్ హెచ్చరించారు. ఇటీవల పలు ఫామ్ హౌస్‌లు, రిసార్ట్‌లలో అనుమతి లేకుండా రేవ్ పార్టీలు,అశ్లీల,అధిక శబ్దంతో కూడిన డీజేలు,అక్రమ మద్యం సరఫరా వంటి అసాంఘిక పార్టీల నిర్వహణకు సంబంధించి పలు సంఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే ఉద్దేశంతో, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫామ్ హౌస్‌లు,రిసార్ట్స్ యజమానులందరికీ సోమవారం పోలీసులు అధికారికంగా నోటీసులను జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫామ్ హౌస్‌లు, రిసార్ట్స్‌లో ఎటువంటి అక్రమ కార్యకలాపాలు జరిగినా యజమానులదే పూర్తి బాధ్యత ఉంటుందన్నారు. అనుమతి లేని పార్టీలు, డీజేలు,మద్యం సరఫరా, మాదక ద్రవ్యాల వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే తక్షణమే దృష్టికి తీసుకురావాలని తెలిపారు చట్ట విరుద్ధ కార్యకలాపాలకు తమ స్థలాన్ని అద్దెకు ఇచ్చినా, సహకరించినా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై ఏమాత్రం ఉపేక్షించేది లేదని సీఐ సూచించారు.

# పార్టీకి అండగా ఉండండి - అభివృద్ధి చేసి చూపిస్తా

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- ❍ గోపాలరావు పేట, తోగ్గుడెం గ్రామాల నుంచి కాంగ్రెస్ లో 60 కుటుంబాలు చేరిక..
- ❍ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే..
- ❍ ఏడూళ్ళ బయ్యారం జడ్పి పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రీడా ఏర్పాట్ల పరిశీలన..





**పినపాక, నవంబర్ 03(జనంసాక్షి):**
పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని మీరంతా పార్టీ అండగా ఉంటే చాలు, మీ అభివృద్ధి కి తాను అండగా ఉంటానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని గోపాలరావుపేట, తోగూడెం గ్రామాల నుంచి 60 కుటుంబాలు స్థానిక కాంగ్రెస్ నాయకులు అచ్చా నవీన్, డొంకెన సాంబశివరావు ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే పాయం కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలనతో నిజమైన పేదలకు, మధ్య తరగతి కుటుంబాలకు మేలు జరుగుతోందని, గత ప్రభుత్వ పాలనలో పేదలను కొట్టి పెద్దలకు దోచి పెట్టడం వల్లే ప్రజలు బీ ఆర్ ఎస్ ను చీదరించు కున్నారని, రాష్ట్రం లో ఏ ఎన్నికలు వచ్చినా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన వెంటే ప్రజలు ఉంటారని అన్నారు. బీ ఆర్ ఎస్ నాయకులు అహంకారం, అసహనంతో కాంగ్రెస్ పార్టీ మీద అర్ధం లేకుండా మాట్లాడడం వల్ల ప్రజాధరణ కోల్పోయారన్నారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం లో జడ్పీ హై స్కూల్ లో జరగనున్న అండర్ 17 క్రీడా ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గంలో మొదటిసారి రాష్ట్రస్థాయి క్రీడలు జరగనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రతిష్టా త్మకంగా తీసుకుని క్రీడలను విజయ వంతం చేయాలని కోరారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అచ్చా నవీన్, డొంకెన సాంబశివరావు, మల్లేశ్, కొండేరు సంపత్, బండారు సాంబ, సతీష్ చారీ, కొంపెల్లి నాగేశ్వరరావు, అంకతి సిద్దయ్య, రామకృష్ణ, జంపయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్పోర్ట్స్ మీట్ ను విజయవంతం చేయాలి

## ప్రిన్సిపాల్ శోభారాణి



తుంగతుర్తి నవంబర్ 3 (జనం సాక్షి)
ఈనెల ఆరవ తేదీ నుండి 8వ తేదీ వరకు మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పాఠశాలలో జోనల్ స్పోర్ట్స్ మీట్ పై సమావేశం నిర్వహించి మాట్లాడారు. జోన్-5 నుంచి 9 పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు. తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం, వలిగొండ, చౌటుప్పల్, నర్మెట్ట, జాఫర్ ఘడ్, పాలకుర్తి, ఆలేరు, అడ్డగూడూరు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. స్పోర్ట్స్ మీట్ సందర్భంగా ఏర్పాటు చేసిన కమిటీల సభ్యులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కేటాయించిన బాధ్యతలను పాటిస్తూ వచ్చిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ నెల 5 సాయంత్రం వరకు ఆయా పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేందుకు తుంగతుర్తి చేరుకుంటారని, విద్యార్థులకు తగిన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని పీడీ, పీఈటీలు క్రీడల నిర్వహణలో నియమ, నిబంధనలు పాటిస్తూ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా క్రీడలను నిర్వహించాలన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్, రింగ్ బాల్, రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్ తదితర క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కార్తీక మాసం రెండవ సోమవారం శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి వారికి అన్న పూజా కార్యక్రమం

**భువనగిరి, నవంబర్ 3(జనం సాక్షి)**



శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు, ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈరోజు అన్న ప్రసాద దాతలు కనుకటి శివకుమార్ వారి కుటుంబ సభ్యుల సహకారంతో పెద్ద ఎత్తున అన్న అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , మరియు ఆలయ పూజారులు కప్పగంతుల నవీన్ శర్మ, పుట్టపాక భీష్మ, దేవరకొండ నరసింహ చారి, అడ్డగుల ఉపేందర్, వర్గాయి దేవేందర్ భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.